www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -89 శనివారం 28 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

**- జయంతి సందర్భంగా స్మరించుకున్న సిఎం రేవంత్**

**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,** మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ

మిగతావి 2లో



# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

**☛అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ ☛వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ,జూన్ 27 ప్రజావినికిడి,** :ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపి కైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు

మిగతావి 2లో

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి




**సిద్దిపేట జూన్ 27 ప్రజావినికిడి,** హుస్నాబా ద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించా లని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి , ఇంజ నీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు

మిగతావి 2లో



# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

**- మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క**

**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,** ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచిపోలేదన్నారు. శుక్రవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో

మిగతావి 2లో

# నిన్న జూరాల..నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం
- మాజీ మంత్రి కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,**:జంట నగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారే జీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకాని తనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజె క్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను

మిగతావి 2లో



# అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

**- క్యాంటీన్ల పేరు మార్పుపై బండి ఆగ్రహం**

**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్పుపై కేంద్రమంత్రి బండి సంజయ్ ' ఎక్స్' వేదికగా ఫైర్ అయ్యారు. తెలంగాణలో మార్పు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ 18 నెలల్లో కేవలం పేర్లను మాత్రమే మార్చిందని ఎద్దేవా చేశారు. విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, అవార్డుల పేర్లు, నీటిపారుదల ప్రాజెక్టులు, ఫ్లై ఓవర్ల పేర్లు, గృహ నిర్మాణ పథకం, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాలు, హరితహారం, అధికారిక నివాసం, తెలంగాణ తల్లి విగ్రహాలను మార్చారని మండిపడ్డారు.

# రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

**☛ఆర్ఎస్ఎస్ నేత వ్యాఖ్యలతో ముసుగు తొలగిందన్న రాహుల్**



**న్యూఢిల్లీ,జూన్ 27 ప్రజావినికిడి,** రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాలను తీసేయాలని ఆర్ఎస్ఎస్ నేత దత్తాత్రేయ హోసబాలే చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి కారణమయ్యాయి. బీజేపీ సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ ఈ పదాలను కొనసాగించడంపై చర్చకు పిలుపునిచ్చిన తర్వాత ప్రతిపక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదంపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్లీ తొలగిపోయింది.' అని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాజ్యాంగం వారికి కోపం తెప్పిస్తుంది ఎందుకంటే అది సమానత్వం, లౌకికవాదం మరియు న్యాయం గురించి మాట్లాడుతుంది. రాజ్యాంగాన్ని కోరుకోవడం లేదు? వారికి మనుస్మృతి కావాలి.' అని ట్వీట్ చేశారు. 'వారు అణగారిన మరియు పేదల హక్కులను తొలగించి వారిని మళ్ళీ బానిసలుగా చేసుకోవడమే లక్ష్యంగా

మిగతావి 2లో

# మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

- సంస్థాగత ఎన్నికల నిర్వహణ బాధ్యతలు



**న్యూఢిల్లీ,జూన్ 27 ప్రజావినికిడి,** మూడు రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికల పర్యవేక్షణకు రాష్ట్ర ఎన్నికల అధికారులను బీజేపీ శుక్రవారంనాడు నియమించింది. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ నియామకాలు జరిపింది. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు మహారాష్ట్రకు, హర్ష్ మల్హోత్రా ఉత్తరాఖండ్‌కు, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ పశ్చిమబెంగాల్‌కు రాష్ట్ర ఎన్నికల అధికారులుగా నియమితు లయ్యారు. మూడు రాష్ట్రాల్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ మండలి సభ్యుల ఎన్నికలకు కేంద్రం తరఫు ఇన్‌చార్జులుగా వీరు వ్యవహరిస్తారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

మిగతావి 2లో

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

# ఐపఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు

# హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. హుస్నాబాద్‌ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి అండగా ఉంటామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తమ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తుందని అన్నారు. రహదారులు, గౌరవెల్లి ప్రాజెక్ట్ లాంటివి ,ఇందిరమ్మ ఇళ్లు , ఎన్నికల కోసం బీఆర్ఎస్ హయాంలో వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నో ప్రాజెక్టులు ఉన్న జిల్లా ఇక్కడికి ఇన్‌చార్జి మంత్రిగా వచ్చానని తెలిపారు. తమ ప్రభుత్వానికి ఇబ్బంది అయిన నిన్నటి వరకు రూ.40 వేల కోట్లు రైతులకు ఇచ్చామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 'వ్యవసాయం కోసం లక్ష కోట్లు ఖర్చు చేశాం. అధికారం కోల్పోయిన వారు మమ్మల్ని విమర్శిస్తే అర్థం లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దుతున్నాం. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తాం. ఎకరాకు లక్ష రూపాయల దిగుబడి వచ్చే పంట ఆయిల్ ఫామ్. కోతులకు వర్షాలకు నష్టం జరిగే పంట కాదు. తెలంగాణ భూములు ఎడారి భూములు కాదు అన్ని పంటలు పండే పుణ్యభూమి దక్కన్ పీఠభూమి. ఆయిల్ ఫామ్ ఎకరాకు రూ.50 వేలు అంతర పంటలకు డబ్బులు ఇస్తున్నాం.ఆయిల్ ఫామ్‌కి దిగుబడి వచ్చేలా చేస్తాం. హార్టికల్చర్ పంటలు పండించండి.. మా ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది. పొన్నం ప్రభాకర్ అందరిని శాసించే మంత్రి. పొన్నంకు కేంద్ర పెద్దలతో మంచి సత్సంబంధాలు ఉన్నాయి. హాస్పిటల్, ఇంజనీరింగ్ కాలేజ్, గౌరవెల్లి ప్రాజెక్టులు మాత్రమే కాదు. ఇక్కడి ప్రజలు అడిగిన పనులు మూడేళ్లలో పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం బడుగు వర్గాలకు ఆదర్శంగా ఉంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

## నిన్న జూరాల..నేడు మంజీర

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకుపోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్ చేయక పోవడం, నేడు ఎస్డీఎస్ఓ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎస్డీఎస్ఓ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.



# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

**● ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు**

**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,**తెలంగాణ హైకోర్టు ంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

**● ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వాంగ్మూలం రికార్డు**



**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇటీవల హైదరాబాద్ కు వచ్చి సిటి విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు నాలుగు సార్లు ప్రభాకర్ రావును విచారించిన సిట్ అధికారులు.. తర్వాత ఫోన్ ట్యాపింగ్ బాధితుల వాగ్మూలం రికార్డు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తదితర నాయకుల స్టేట్ మెంట్ రికార్డు చేసిన సిట్.. తాజాగా చేవెళ్ల బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు గంటన్నరకు పైగా విశ్వేశ్వర్ రెడ్డి స్టేట్‌మెంట్ ను అధికారులు రికార్డు చేశారు. రాష్ట్రంలో మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాప్ అయినట్టు సిట్ అధికారులకు ఆయన చూపించారు. ఈటల రాజేందర్‌కు డబ్బులు ఇచ్చినట్టు తనపై నిందలు మోపారని.. తనతో పాటు తన భార్య సంగీత ఫోన్ సైతం ట్యాప్ చేశారని సిట్ కు తెలిపారు. ఫిర్యాదు చేస్తే తిరిగి తనపైనే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది.

# సమస్యలపై స్పందించకుంటే 30న ధర్నా

**● జూడాల ప్రకటన**

**హైదరాబాద్,జూన్ 27 ప్రజావినికిడి,:** తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ మంత్రి స్పందించకపోవడంతో ఈ నెల 30 నుంచి ధర్నా చేపట్టనున్నట్టు తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ నేతలు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం టీ జూడాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ న్యూటన్ ఓ ప్రకటన విడుదల చేశారు. స్టైఫండ్ చెల్లింపులో జాప్యం, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం, బోధనా సిబ్బంది కొరత, స్కాలర్‌షిప్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులో ఆలస్యంపై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రం అందజేసిన ఫలితం లేదన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 30 నుంచి చేపట్టిన ధర్నాలో రాష్ట్ర వ్యాప్తంగా జూడాలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ÷ఖవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

## రాజ్యాంగ పీఠికలో 'లౌకిక', 'సోషలిస్ట్' పదాల తొలగింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకున్నారు. రాజ్యాంగం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి లాక్కోవడం వారి నిజమైన ఎజెండా. ఆర్ఎస్ఎస్ ఇలాంటి కలలు కనడం మానేయాలి. మేము వారిని ఎప్పటికీ విజయవంతం కానివ్వము' అని అన్నారు. 1976లో రాజ్యాంగ పీఠికలో చేర్చిన 'సెక్యులర్', 'సోషలిస్ట్' అనే పదాలను తొలగించాలని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే డిమాండ్ చేశారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమ్జర్గ÷న్సీ గురించి ఆయన విమర్శలు చేశారు.

## అన్నపూర్ణ పేరు మార్చడం దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం కాంగ్రెస్ నేతలు సిగ్గు లేకుండా దేవతామూర్తి అయిన అన్నపూర్ణ పేరును తొలగించి ఇందిరా క్యాంటీన్ అని పేరు మార్చడం హిందూ విశ్వాసాలను అవమానించడమే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## మూడు రాష్ట్రాలకు బిజెపి పర్యవేక్షకులు

(మొదటి పేజీ తరువాయి)

స్థానంలో కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగాల్సి ఉండటంతో పార్టీ సంస్థాగత ఎన్నికల పక్రియ కొనసాగుతోంది. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే ఆయా రాష్టాల్ల్రో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంటుంది. 37 రాష్టాల్ల్రో సంస్థాగత ఎన్నికలు జరగాల్సి ఉండగా, జాతీయ అధ్యక్ష ఎన్నికల పక్రియకు కనీసం 19 చోట్ల ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుంది. ఇంతవరకూ 14 చోట్ల పార్టీ పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. బీజేపీ కీలక రాష్టాల్రైన ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లోనూ పార్టీ సంస్థాగత ఎన్నికలు ఇంకా పూర్తికాలేదు. ఈ రాష్టాల్రకు జనవరిలోనే రాష్ట్ర ఎన్నికల అధికారులను పార్టీ నియమించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడి పదవీకాలం మూడేళ్ల పాటు ఉంటుంది. 2020 జనవరిలో జేపీ నడ్డా పార్టీ అధ్యక్షుడి పగ్గాలు చేపట్టారు. అయితే 2024లో లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీకాలాన్ని పొడిగించారు. కొత్త అధ్యక్షుడి నియామకం జరిగేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

శనివారం 28 జూన్ 2025

## బీఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షునికి సన్మానం

### సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కొత్తూరు):** కొత్తూరు మండలం పెంజర్ల బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గా నూతనంగా ఎన్నుకోబడిన సంగుడం జంగయ్యను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మెండే కృష్ణయ్య,మండల ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వనం బాల్ రాజ్,గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జంగయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు రాములు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భీమయ్య, మాజీ వార్డ్ మెంబర్ పోచయ్య,గ్రామ మాజీ అధ్యక్షుడు మల్లయ్య, కార్యవర్గ సభ్యుడు బీరయ్య,గ్రామ రైతు కో ఆర్డినేటర్ శేఖర్,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం..

### 1,00,000లక్ష రూపాయల విరాళం అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..

### లింగందాన గ్రామస్తులకు అందచేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కేశంపేట):**కేశంపేట మండలంలోని లింగం దాన గ్రామంలో నూతనంగా నిర్మించ తలచిన పోచమ్మ గుడి నిర్మాణానికి లింగందాన గ్రామస్థుల కోరిక మేరకు పోచమ్మ ఆలయ నిర్మాణానికి 1,00,000 లక్ష రూపాయల విరాళాన్ని లింగందాన గ్రామస్తులకు అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ కార్యక్రమం లో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,పాపిరెడ్డి గూడ మాజీ ఎంపిటిసి రాంచందర్,లింగందన గ్రామస్థులు క్రిష్ణయ్య, రామస్వామి,జంగయ్య ఇస్త్రారి,బాలయ్య, మల్లేష్, నాగరాజు,బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జైపూరి కాలనీ పలు సమస్యలపై మధు యాష్కీ గౌడ్ కు వినతిపత్రం అందజేసినజైపూరి కాలనీ సభ్యులు..

**ప్రజావినికిడి,(నాగోల్):**



నాగోల్ డివిజన్ పరిధిలోనిజైపూరి కాలనీ పలు సమస్యల పైమధు యాష్కీ గౌడ్ ను మర్యాదపూర్వకంగా శుక్రవారం రోజు కలవడం జరిగినది విషయం ఏమిటంటే గత 40 సంవత్సరాల క్రితం డ్రైనేజ్ పైపులైను వేశారు అప్పటి జనాభా తక్కువ ఉండడం వల్ల సమస్యలు రాలేదు ఇప్పుడు జనాభా ఎక్కువ కావడం వల్ల పైప్ లైన్ చిన్నవి కావడం వల్ల రోజు రోజుకి సమస్య అధిగమిస్తు వస్తున్నాయి వారానికి రెండుసార్లు రోడ్లపై మురికినీరు అంతా పైప్ లైన్ నుండి రోడ్లపై మురికినీరు వస్తున్నాయి ఇట్టి విషయము వారి దృష్టికి తీసుకుపోవడం జరిగినది సంబంధించిన అధికారులకు తో మాట్లాడి ఈ సమస్య త్వరలోనే పరిష్కరిస్తానని అన్నారు.అదేవిధంగా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ హాల్ పైన అంతస్తు గురించి మాట్లాడడం జరిగింది వారి దృష్టికి తీసుకుపోవడం లెటర్ ఇవ్వడం జరిగినది మర్యాదపూర్వకంగా స్పందింసంబంధించిన మధుయాష్కీ గౌడ్అధికారులతోటి మాట్లాడి త్వరలోనే కమ్యూనిటీ హాల్ కట్టించే ఏర్పాట్లు చేస్తానని మధు యాష్కీ గౌడ్అన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకు చిరంజీవి జైపూరి కాలనీ అధ్యక్షులు శ్యామల యాదగిరి,మనోజ్ గౌడ్, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాజు తరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా పూరి జగన్నాథ రథయాత్ర

### జగన్నాథుని రథయాత్ర ఊరేగింపులో పాల్గొన ముస్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఆర్టీసీ కాలనీలో జరుగతున్న పూరి జగన్నాథ యాత్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ అదేవిదంగా జగన్నాథ్ స్వామి రథ చక్రాలకు పూజలు నిర్వహించి జగన్నాథ రథ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్,సోమ్లా నాయక్,మాజీ ఎంపిటిసి అనురాధ కృష్ణ గౌడ్,నాయకులు జనార్దన్ రెడ్డి,డ్రైవర్ లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా పూరి జగన్నాథ రథయాత్ర ప్రారంభం..

### జగన్నాథుని రథయాత్ర ఊరేగింపు లో పాల్గొన ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..

### ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణం లో ఆర్టీసీ కాలనీలో జరుగతున్న పూరి జగన్నాథ యాత్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అదేవిదంగా జగన్నాథ్ స్వామి రథ చక్రాలకు పూజలు నిర్వహించి జగన్నాథ రథ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,మాజీ కౌన్సిలర్ వెంకట్ రామ్ రెడ్డి,మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,మాజీ సర్పంచ్ యరం శేఖర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాంచందర్ బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి,దినేష్ సాగర్,కాట సుధీర్,మధు,పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన పద్మా రెడ్డి..



**ప్రజావినికిడి,(నాగోల్)**
నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ లో శ్రీ చైతన్య స్కూల్ లో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా శుక్రవారం రోజు విద్యార్థులతో కలిసి పద్మారెడ్డి మొక్కలు నాటడం జరిగింది.ఈ




సందర్భంగా పద్మా రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థిని విద్యార్థులకు చిన్ననాటి నుండే మొక్కలను నాటడం అలవరిస్తే భవిష్యత్తులో చెట్ల వల్ల కలిగే లాభాలు ఏమిటి అని వారు ఇతరులకు చెప్పగలరని అన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న పట్టణీకరణ, వాహనాల నుండి వచ్చే పొగతో వాయు కాలుష్యం పెరిగిపోతోంది.మానవ ప్రేరిత చర్యల వల్ల వాతావరణంలో కొన్ని విషపూరితమైన వాయువులు చేరి, ప్రాణవాయువు తగ్గిపోతోంది.2016లో వెలువడ్డ ఒక సర్వే రిపోర్ట్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 90% ప్రజలు కలుషితమైన వాయువులు పీలుస్తున్నారు.దీని కారణంగా అనేక రకాలైన శ్వాస రోగాలు,క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధులు సంభవిస్తున్నాయి. వేగంగా విస్తరిస్తున్న ఈ కాలుష్యం వల్ల సహజంగానే సమస్త ప్రాణికోటి, వృక్షజాతులు



ప్రమాదంలో పడ్డాయి. దేశంలో ఉన్న శాస్త్రవేత్తలు, మేధావులు,స్వచ్ఛంద సేవకులు ఈ సమస్యను అధిగమించడానికి అనేక రకాల ప్రాజెక్టులు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అని పద్మా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కార్మికులపై ఎందుకు కఠినమైన వివక్షా...

### అరెస్టులు చేసి తప్పించుకోవడం ప్రభుత్వ లక్షణం కాదు -సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్..

**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 27,** గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదు గ్రామాలను శుభ్రం చేస్తున్నటువంటి కార్మికులపై ఎందుకు కఠినమైన వివక్షా అని సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ చలో కమిషనర్ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ ను హౌస్ అరెస్టు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ కు ఐదు నెలల నుండి వేతనాలు ఇవ్వడం లేదు గ్రామాలను శుభ్రం చేస్తున్నటువంటి కార్మికులపై ఎందుకు కఠినమైన వివక్షా అని మండిపడ్డారు.ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను




నిలబెట్టుకోవాలని అన్నారు.కానీ ఈ కాంగ్రెస్ మొండి ప్రభుత్వం పేద కార్మికులను కనికరించకుండా పరిపాలన సాగిస్తున్నది.కాంగ్రెస్ పార్టీ కూడ గత బి ఆర్ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం లాగానే వ్యవహరిస్తున్నది. ఒకవైపు బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాశి కార్మికులకు అన్యాయం చేసే చట్టాలను తెస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానికి తొత్తుగా కార్మికుల యొక్క వేతనాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు ఈ గ్రామపంచాయతీ కార్మికులు లేకుంటే ఎక్కడికక్కడ గ్రామాల్లోని మురికి కుంటలుగా మారుతాయని అన్నారు అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఇలా జరగకుండా చూడాలంటే కార్మికులకు వేతనం వెంటనే విడుదల చేయాలి అలాగే అరెస్టులు చేసి తప్పించుకోవడం ప్రభుత్వ లక్షణం కాదని అన్నారు లేదంటే తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున సమ్మె కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు.

## 51శాతం ఫిట్మెంట్ పీఆర్సీని వెంటనే ప్రకటించాలి..

### మారం జగదీశ్వర్.. ముజీబ్..

**ప్రజా వినికిడి, (నాంపల్లి):**తెలంగాణ ఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ ముజీబ్ నేతృత్వంలో నాంపల్లి హైదరాబాద్ లోని కేంద్ర సంఘం భవనంలో జరుగగా (33) జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు కేంద్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శులు ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ, ఉద్యోగుల పెండింగ్ సమస్యల సాధన కోసం ప్రభుత్వంతో, క్యాబినెట్ సబ్ కమిటీతో,ఆఫీసర్స్ కమిటీలతో సుదీర్ఘంగా చర్చించి ప్రధానంగా పంచాయితీ కార్యదర్శులను గ్రేడులుగా విభజించడం, సచివాలయంలో 12.5శాతం కోట అమలు, పెండింగ్ బిల్లులకు సంబంధించిన మెడికల్ బిల్లుల మంజూరు.డి.ఏ ఉత్తర్వులు ఇవ్వడం,కొన్ని శాఖలకు అదనపు పోస్టులను మంజూరు చేయించడంవంటి 16 సమస్యలను పరిష్కరించినప్పటికి ప్రధానంగా టీఎన్జీవో సంఘం ఇది వరకే



ప్రభుత్వం ముందు ఉంచిన పెండింగ్ డిమాండ్లలో 01.07.2023 నుండి 51శాతం ఫిట్మెంట్లతో పిఆర్సి అమలుకు చర్యలు తీసుకోవాలని, పెండింగ్ డి.ఏ.లను మంజూరు చేయాలన్నారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు,సిపిఎస్ రద్దు,గచ్చిబౌలి ఇండ్ల స్థలాలను బీటీ ఎన్జీఓస్ సొసైటీకి కేటాయించడానికి అడ్డుగా ఉన్న ప్రభుత్వ మెమోను రద్దుచేసి వెంటనే బీటీ ఎన్జీఓస్ స్థలానికి కేటాయించాలని, గచ్చిబౌలి టీఎన్జీవోస్ రెండో ఫేస్ భూమిని టీఎన్జీవో సొసైటీకు బదలాయించడం, హెల్త్ కార్డు విషయంలో స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని తదితర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే త్వరలో లక్ష మంది ఉద్యోగులతో హైదరాబాద్లో టీఎన్జీవో 80 సంవత్సరాల ఆవిర్భావన సభను నిర్వహిస్తామని తెలిపారు.

# వస్తున్నాయ్ వస్తున్నాయి జగన్నాథ రథ చక్రాలు..!

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తో కలిసి జగన్నాథుడికి ప్రత్యేక పూజలు..**

**ఆర్టీసీ కాలనీలో పవిత్ర పూరి జగన్నాథ్ స్వామి రథోత్సవం.. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రత్యేక పూజలు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**భక్తులను రక్షించడానికి మనలో మంచితనం పెంచడానికి విష భావాలు తొలిగించడానికి వస్తున్నాయ్.. వస్తున్నాయి జగన్నాథ రథ చక్రాలు..అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 8వ వార్డు ఆర్టీసీ కాలనీలో గల పూరి జగన్నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని దర్శించుకున్న అనంతరం స్వామి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, జగన్నాథ స్వామి రథచక్రాలతో ఈ నియోజకవర్గ ప్రజలు ఎల్లకాలం సుభిక్షంగా ఉండాలని కోరారు. రైతులు కర్షక కార్మికులు అన్ని వర్గాలు ప్రశాంతంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు. పూరి జగన్నాథుడి ఉత్సవాలు పట్టణంలో ప్రతి ఏటా జరపడం ఎంతో గొప్ప విషయమని నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పూరి జగన్నాథుని ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి దర్శించుకునే భాగ్యం లేని ఎంతోమంది నిరుపేద భక్తులు ఇతరులకు ఇక్కడ జరుగుతున్న వేడుకలు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.

**కదిలాయ్ జగన్నాథుడి రథచక్రాలు..**

పూరి జగన్నాథుడు ఆయన సోదరుడు బలభద్రుడు,సోదరి సుభద్రలతో కలిసి రథాలపై ఊరేగింపుగా వెళ్లే ఉత్సవం. జగన్నాథ రథయాత్ర



అనేది జగన్నాధస్వామికి చేసే ప్రసిద్ధమైన ఉత్సవం. ఈ యాత్రలో జగన్నాధస్వామితో పాటు ఆయన అన్న బలభద్రుని, చెల్లెలు సుభద్రాదేవిని కూడా పూజించి ఊరేగిస్తారు.

# ఎంఈఓ మనోహర్ విశేష కృషి..

**ప్రైవేటు పాఠశాలల నుండి..ప్రభుత్వ పాఠశాలలో చేరిన 600 మంది విద్యార్థులు..**

**రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా విస్తృతంగా బడిబాట కార్యక్రమం ప్రచారం..**

**నేటికీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు నిరంతర కృషి.. హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి ఉపాధ్యాయ సంఘాల నేతలు..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల విద్యాధికారిగా పనిచేస్తున్న టీ. మనోహర్ కృషి విశేషంగా కనిపిస్తుంది. జూన్ నెల ఆరోవ తేదీ నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా తన సొంత డబ్బులతో విస్తృతంగా వాహనం ద్వారా మండల వ్యాప్తంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రచారం చేస్తూ ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు రావాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విశేష కృషి చేశారు. నేటికి కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు నిరంతరంగా కృషి చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇంగ్లీష్ మీడియం చదువు అందిస్తుందని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫాం నోట్ పుస్తకాలను ప్రభుత్వము ఇస్తూ ఎంతో ప్రోత్సహిస్తుందని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్చి విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుల పాలు కావద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన నాణ్యమైన విద్య అందుతుందని విస్తృతంగా ప్రచారం చేసి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారు నేటికీ కూడా ప్రతిరోజు ద్విచక్ర వాహనంతో పట్టణ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల వ్యాప్తంగా కూడా తిరిగి పేద విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఈయన నిరంతరంగా చేస్తున్న కృషికి ఇటు విద్యార్థి అటు ఉపాధ్యాయ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుంపన్‌పల్లిలో బీజేపీ రచ్చబండ..

## మోదీ పాలనలో గిరిజనుల అభివృద్ధిపై ప్రజలతో చర్చ..





**ప్రజావినికిడి,(అచ్చంపేట):** మండలం గుంపన్‌పల్లి గ్రామంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల విజయవంతమైన పాలన సందర్భంగా బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ రచ్చబండ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వేముల నరేందర్ రావు,బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనవత్ రవి నాయక్ హాజరై గ్రామ ప్రజలతో ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గిరిజనుల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం తీసుకున్న పలు కీలక చర్యలను వివరించారు. గిరిజన సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్య పథకాలు:వన బంధు కల్యాణ్ యోజన..గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పథకం. ఆయుష్మాన్ భారత్ ప్రతి గిరిజన కుటుంబానికి ?5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య భద్రతప్రధాన్ మంత్రి గరిబ్ కళ్యాణ్ ప్యాకేజ్ %-% కోవిడ్ సమయంలో ఆహార,ఆర్థిక మద్దతు. ట్రైఫెడ్ (ట్రైఫెడ్ ) గిరిజనులు తయారుచేసే ఉత్పత్తులకు దేశవ్యాప్త మార్కెట్. గిరిజనులకు ఉచిత గృహాల నిర్మాణం (పి యంఏవై)బిర్సా ముండా జయంతిని గిరిజన గౌరవ దినంగా గుర్తింపు గిరిజన విద్యాభివృద్ధి కేంద్రం ప్రోత్సాహంఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ (ఈ యం ఆర్ ఎడ్): తెలంగాణలో ఇప్పటికే 22కి పైగా ఈ యం ఆర్ ఎస్ మంజూరయ్యాయి. పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్‌లు %ఉ% ఫీజు రీయింబర్స్‌మెంట్ఉచిత హాస్టళ్లు %ఉ% గిరిజన బాలికల కోసం ప్రత్యేక వసతి గృహాలుగ్రామాల్లో పాఠశాలల ఏర్పాటు,మౌలిక వసతుల కల్పనతెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయం.. గిరిజన విద్యా చరిత్రలో మైలురాయితెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా "సెటపల్లి, ములుగు జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం" ను కేంద్ర ప్రభుత్వం స్థాపించింది. ఇది దేశంలో మొదటి గిరిజన విశ్వవిద్యాలయంగా గుర్తింపు పొందింది. ఈ యూనివర్సిటీ ద్వారా గిరిజన విద్యార్థులకు ఉన్నత విద్య,పరిశోధన, వృత్తిపరమైన శిక్షణ లభించనుంది. ఇది మోదీ ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యతకు పెద్ద ఉదాహరణగా నిలుస్తోంది. అభివృద్ధి దిశగా మోదీ మార్గదర్శకత్వంరోడ్లు,విద్యుత్,నీటి సరఫరా గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణజనధన్ ఖాతాల ద్వారా ఆర్థిక స్థిరత్వంఉజ్జ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లుఈ కార్యక్రమంలో మాట్లాడిన నేతలు, చదువుతో బాటుగా అభివృద్ధి,గౌరవం, ఆరోగ్యం,ఆర్థిక స్వావలంబన అనే నాలుగు దిశల్లో మోదీ పాలన గిరిజన సమాజానికి భరోసా ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ్య నాయక్,రాష్ట్ర కాన్సిల్ సభ్యులు మండికారీ బాలాజీ,ఎస్టీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్ మోడీ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందులాల్ చౌహాన్ జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు జానకి,శివచంద్ర , అఖిల్ రెడ్డి,అనిల్,రవీందర్ నాయక్,బిజెపి నాయకులు బాలరాజు,శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

# నిర్ణీత కాల వ్యవధిలో పనులను పూర్తి చేయాలి..

**పంచాయితీరాజ్ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎన్.శ్రీధర్..**



**ప్రజావినికిడి,(మొయినాబాద్): జూన్ 27,**
అభివృధి పనుల్లో అలసత్వం వహించకుండా నిర్ణీత కాల వ్యవధిలో పనులను పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఐ ఏ ఎస్ అధికారులకు ఆదేశించారు. మొయినాబాద్ మండలంలోని చిన్నమంగళారం గ్రామంలో మూసివాగును సందర్శించి పరిశీలించారు. అక్కడ అధికారులను పనులపై ఆరా తీసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్నపేట నుండి మహారాజపేట వరకు రోడ్డు పనులు వెంటనే ప్రారంభించి వంతెన పనులను ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు,గ్రామస్థులు,తదితరులున్నారు.

# జిల్లేడు చౌద్దరిగూడ మండల కేంద్రంలో బీసీ సేన సమావేశం..

**మండల బీసీ సేన అధ్యక్షునిగా బోయ చెన్నయ్య..**

**ప్రతి గ్రామాల్లో బీసీలు ఏకం కావాలి.. జాతీయ బీసీ సేన అధ్యక్షులు బార్కకృష్ణ..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):నియోజకవర్గ అధ్యక్షులు కత్తి చెంద్ర శేఖర్ అప్ప,చౌద్దరిగూడ మండల మహిళా అధ్యక్షులు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షులుగా బోయ చెన్నయ్య కి నియాకమ పత్రం అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ, రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శి జె సుధాకర్. జాతీయ బీసీ సేన సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బీసీ సేన స్థాపించడం జరిగింది, గ్రామ గ్రామాన సైనికులులాగా బీసీ సేన నాయకులు తయారు కావాలి,గ్రామాలలో కమిటీలలు ఏర్పాటు చేస్తున్నపుడు స్వచ్ఛందంగా ప్రజలు తరలి వస్తున్నారు రాబోయే కాలంలో బీసీ సేన ప్రభంజనం సృష్టిస్తుంది,బీసీలు సమాజంలో రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలనే ఉద్యేశంతో బీసీ సేన ముందుకెలుతుంది, పేద ప్రజలకు అండగా ఉంటుంది అని బర్క కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నియోజకవర్గ, మండలాల,అధ్యక్షులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీసీ సేనలో అందరూ ఉన్నత పదవులు పొందాలి.

**జిల్లా ఉపాధ్యక్షులు గా మేకల వెంకటేష్ నియామకం.**

**ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ.**

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**బీసీ సేనలో అందరూ ఉన్నత పదవులు పొంది,రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ..రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బీసీ సేన షాద్ నగర్ అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ అప్ప ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులను,ఫరూక్ నగర్ మండల అధ్యక్షులుగా శబాద్ రవియాదవ్,నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ గా సూరమోని బాలు ముదిరాజ్ లను నియమిస్తూ,జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ,జిల్లా అధ్యక్షులు సదర్ శ్రీనివాస్,అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ లతో కలసి నియామక పత్రాలు అందజేసి,సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ,ఐకమత్యంతోనే అధికారం దక్కుతుందని,తద్వారా బీసీలు అభివృద్ధి అవుతుందని అన్నారు. బీసీ సేనలో పని చేసే ప్రతీ ఒక్కరికి ఉన్నత పదవులలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలాది శ్రీనివాస్,భూషం నరేష్,తంగెడుపల్లి శంకర్,జూపల్లి చంద్రశేఖర్,చందులాల్,రెడ్డి శ్రీను,బాస వరలక్ష్మి,ప్యాట జయ శ్రీకాంత్,సౌజన్య,భాగ్యలక్ష్మి,జక్కుల జలజ,స్రవంతి రాజ్,సౌజన్య,చెరుకు మమత,ఏలురి వసంత,తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ విజ్ఞాన్ డిగ్రీకళాశాల విద్యార్థినికి "గోల్డ్ మెడల్"



ప్రజావినికిడి,(షాద్ నగర్):పాలమూరు యూని వర్సిటీ ప్రకటించిన గోల్డ్ మెడల్స్-లలో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ విజ్ఞాన్ డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థిని ముడుంబాయి హర్షిత గోల్డ్ మెడల్ సాధించడం విశేషం అని కళాశాల ప్రిన్సిపల్ భవాని శంకర్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి హర్షిత మరియు వారి కుటుంబ సభ్యులకు కళాశాల యాజమాన్య, ప్రిన్సిపల్,అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలిపి అభినందించడం జరిగింది.

# మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### 15,21వ వార్డుల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం..





ప్రజావినికిడి,(షాద్ నగర్):రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పట్టణంలోని 15,21వ వార్డులలో మున్సిపల్ సాధారణ నిధులు 25 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్డు పనులకు శుక్రవారం భూమి పూజ చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపాదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతంలో కూడా ఎన్నికల ముందు,ఎన్నికల తరువాత పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు,సైడ్ డ్రైనేజీ, విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం,స్థానిక కాంగ్రెస్ నాయకులు అగ్గనూర్ బస్వం,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవరోజు కొనసాగుతున్న జర్నలిస్టుల నిరాహార దీక్ష..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తాం..







**ప్రజావినికిడి,(కొల్లాపూర్):** జిల్లా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కారం చేయకుంటే భజరంగ్దళ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జరుగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహారదీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి రెండవరోజు దీక్షలను టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ ప్రారంభించారు ఈదీక్షలోటిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్రం నియోజకవర్గ కన్వీనర్ జలకం మద్దిలేటి,టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మల్లికార్జున సీనియర్ జర్నలిస్టులు బచ్చల కూర కురుమయ్య సిపి నాయుడు రమణ రామకృష్ణ వెంకటరాములు శివ కేశవులు గోవిందు స్వాములు తరుణ్ మల్లేష్ తదితరులు దీక్షలో కూర్చున్నారు. దీక్ష శిబిరానికి సంఘీభావంగా బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న బిఎస్పీ జిల్లా కోశాధికారి బంకలిదాసు,జిల్లా నాయకులు కళ్యాణ్, ముని స్వామి వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, బిఆర్ ఎస్వి శేఖర్, రైతుసంఘం నాయకులు భజరంగ్దళ్ నాయకులు పులిభరత్,బాలు వాసవిక్లబ్ బిఆర్ ఎస్, ఎస్సి సెల్,ఎన్జీవో సంఘాలుమద్దతు ప్రకటించారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ది..

## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



చిన్నారి తండ్రి సంతోష్ కు1,70,000 రూపాయల ఎల్.ఓ.సీ.ఆందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి.

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** కొత్తపేట డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కు చెందిన చిన్నారి శ్రేయాన్స్ (రెండు సంవత్సరాలు) వెన్నుముక నందు కొవ్వు పెరిగిన నేపథ్యంలో నిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,70,000(ఒక లక్ష డేబై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ,పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట శ్రీనాధ్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల మండల సమన్వయ సమీక్ష సమావేశం..

## జె.రామారావు స్పెషల్ ఆఫీసర్.. ఎంపీడీవో ఎం. బన్సీలాల్.. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి..






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం రోజు షాద్ నగర్ డివిజన్లోని మండల ప్రజా పరిషత్ ఫరూఖ్ నగర్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జె.రామారావు అధ్యక్షతన, సీజనల్ వ్యాధులు గురించి, వన మహోత్సవము మరియు వ్యవసాయ శాఖ కార్యక్రమాల గురించి సమన్వయ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ జె.రామారావు మాట్లాడుతూ,మండల్ లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ అలాగే పంచాయతీరాజ్ ఆరోగ్య శాఖ సమన్వయముతో గ్రామాలలో ఎక్కడ మురికినీళ్ళు నిలవకుండా, చెత్తాచెదారం లేకుండా,దోమలు పుట్టకుండా,పెరగకుండా,అదేవిధంగా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఎక్కడైతే మురికి గుంటలు అలాగే చెత్త కుప్పలు ఉన్నాయో,వాటి గుర్తించి వెంటనే పరిశుభ్రంగా చేయాలని తెలియజేశారు. ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ విలేజ్ సెక్రటరీ వారు ఆశావాలు,ఇద్దరి సమన్వయంతో గ్రామాలలో ఎక్కడ కూడా దోమలు పెరగకుండా ఉండాలంటే,గ్రామాలలో ఉన్న మురికి కుంటలను,చెత్తాచెదారం మొత్తం గుర్తించి,క్లీన్ చేయాలని తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు మాట్లాడుతూ,దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని చెప్పారు.దోమల ద్వారా మలేరియా,ఫైలేరియా (బోదవ్యాధి),డెంగ్యూ, మెదడువాపు,చికెన్ గునియా అలాగే జీగా వ్యాధులు వ్యాపిస్తాయని తెలియజేశారు.మన ఇళ్ల పరిసరాలలో సాధారణంగా అనాఫిలిస్,క్యూలెక్స్ ,ఏడీస్ దోమలు పెరుగుతాయని చెప్పారు. అనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వ్యాధి వస్తుందని,క్యూలెక్స్ దోమ కొట్టడం వల్ల ఫైలేరియా వ్యాధి (బోధ వ్యాధి) వస్తుందని,అలాగే ఏడిస్ దోమ కుట్టడం వల్ల డెంగ్యూ జ్వరము చికెన్ గునియా వ్యాధి వస్తుందని తెలియజేశారు. అందువలన గ్రామాలలో దోమలు పుట్టకుండా,కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమతెరలు వాడాలని,కిటికీలకు, వెంటిలేటర్లకు మెస్ జాలీలు బిగించాలని మరియు శరీరమునకు కాటన్ నిండు దోస్తులు ధరించాలని తెలియజేశారు. దోమలు పుట్టకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైవ్ కార్యక్రమం నిర్వర్తించాలని, (ఫ్రైడే .డ్రైవ్ )కార్యక్రమంలో ఇంటి ముందున్న కావులలో,హౌస్లలో మరియు వర్షపు నీళ్ళు టైర్లలో,కొబ్బరి చిప్పలలో,పగిలిన కుండలలో నీరు నిల్వ ఉండకుండా చూసినట్లయితే, దోమలు పెరగకుండా ఉంటాయని తెలియజేశారు. గ్రామాలలో,వీధులలో మురికి గుంటలు,ఉన్న దగ్గర టీమోఫాస్ 5 మిల్లీలీటర్లు,10 లీటర్ల నీరులో కలిపి స్ప్రే చేయడం ద్వారా దోమల యొక్క లార్వాలు,దోమలు చనిపోతాయని చెప్పారు. అలాగే మలాథియాన్ 1 లీటర్ ద్రావణం,19లీటర్ల డీజిల్ లో కలిపి ఫాగింగ్ చేయడం వల్ల దోమలు సంపూర్ణంగా చనిపోతాయని తెలియజేశారు. ఎక్కువ మురికి గుంటలు,నీరు నిల్వ ఉన్న వాటిలో నూనె బంతులు (ఆయిల్ బాల్స్) తయారుచేసి అందులో వేయడం వల్ల దోమలు గుడ్లు పెట్టినవి,లార్వా,ప్యూప మరియు దోమ గా మారకుండా చనిపోతాయని తెలియజేశారు. వర్షాకాలంలో ఈగలు ఎక్కువగా ఉండటం వల్ల కలుషిత ఆహారం వలన,కలుషితమైన నీటి వలన డయేరియా వచ్చే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరూ వారి వారి యొక్క ఇండ్లలో ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నీటిని కాచి చల్లార్చి తాగాలని జె .శ్రీనివాసులు తెలియజేశారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ దోమల వలన మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది అని,అందువలన ఎవరికైనా ఈ సీజన్లో జ్వరము, తలనొప్పి,ఒళ్ళు నొప్పులు,కండరాలను నొప్పులు ఉన్నవాళ్లు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేయించుకున్నట్లయితే,వారికి ఉన్న వ్యాధి బయటపడుతుందని తెలియజేశారు.అప్పుడు వ్యాధి ఉన్నవారు వైద్యాధికారిని కలిసి సరైన చికిత్స తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు నుండి బయటపడవచ్చు అని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి చాలా ప్రమాదకరమైన వ్యాధి అందువలన, పై లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్ష చేసుకొని తగు చికిత్స వైద్య అధికారితో తీసుకోగలరని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జె రామారావు,ఎంపీడీవో బనిశిలాల్,డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి,ఎం పి ఓ జయంత్ రెడ్డి,అగ్రికల్చర్ ఆఫీసర్ నిశాంత్ కుమార్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది, వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి,డాక్టర్ రాఘవేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు ఎం.ఎల్.హెచ్.పి.వైద్య అధికారులు,విలేజి స్పెషల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,హెల్త్ సూపర్వైజర్లు.విలేజ్ సెక్రటరీలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ని స్వాగతించిన శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య

## శంషాబాద్ లో బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాల సధస్సు..






ప్రజావినికిడి,(షాద్ నగర్):భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు శంషాబాద్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయనికి 50 సంవత్సరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మరియు పొంగులేటి సుధాకర్ రెడ్డి ను బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి తదితర ముఖ్య నాయకులతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య ఘనంగా స్వాగతించి,అనంతరం జరిగిన సధస్సు లో పాల్గొన్నారు. అదేవిదంగా మోడీ పిలుపునిచ్చిన అమ్మ పేరుతొ చెట్టు నాటే కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి వర్యులు చెట్లు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్యాటఅశోక్,చెట్ల వెంకటేష్,హరి భూషణ్ పటేల్,ఎదిరా రాజు,కంచుకోట మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు ఇస్తాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**నియోజకవర్గ వ్యాప్తంగా రేషన్ కార్డుల కోసం 23 వేల దరఖాస్తులు**

**అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు చిత్తశుద్ధితో ఇవ్వాలి**

**షాద్ నగర్ నియోజకవర్గ రెవెన్యూ యంత్రాంగంతో ఎమ్మెల్యే సమీక్ష**

**హాజరైన షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత తదితర తహాసిల్దార్లు**

**రేషన్ షాపులో బియ్యం తూకం తక్కువ వేస్తే చర్యలు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల కోసం అప్లికేషన్స్ తీసుకుందని అర్హులైన నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులను చిత్తశుద్ధితో అందజేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత నేతృత్వంలో నియోజకవర్గంలోని కొత్తూరు,ఫరూక్ నగర్,కేశంపేట, నందిగామ,జిల్లేడు చౌదరి గూడెం, కొందుర్గు మండలాల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ సమీక్ష సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా 6 మండలాలు రెండు మున్సిపాలిటీలకు కలిపి 23 వేల దరఖాస్తులు ప్రభుత్వానికి వచ్చాయని ఎమ్మెల్యే వివరించారు.ఇందులో కొందుర్గు మండలం 2300 రేషన్ కార్డులు దరఖాస్తులు రాగా, నందిగామ 2800, కొత్తూరు 1400, జిల్లేడు చౌదరిగుడా 4699,కొత్తూరు 1413,కేశంపేట 2,663,ఫరూక్ నగర్ 3,385, షాద్ నగర్ టౌన్ 3902 దరఖాస్తులు అధికార యంత్రంగానికి వచ్చినట్లు తెలిపారు. వీటిని పరిశీలించి చిత్తశుద్ధితో ప్రతి నిరుపేదకు రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకోవాలని సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకుండా గ్రామాల్లో నిరుపేదలను ఇబ్బందుల గురిచేసిందని గుర్తు చేశారు.అదేవిధంగా రెవెన్యూ గ్రామపంచాయతీల కోసం గుర్తించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి వాటికి ఎలాంటి ఆదాయం లేకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కొత్త గ్రామపంచాయతీలకు ఆదాయ వనరులను సమకూర్చే బాధ్యత ప్రభుత్వాన్నిదేనని అన్నారు.

**రేషన్ షాపులో బియ్యం తూకం తక్కువ వేస్తే చర్యలు**

సన్న బియ్యాన్ని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నడంతో పేద ప్రజలు ఎంత సంతోషంగా ఉన్నారని అయితే స్టాక్ పాయింట్ల వద్ద అదే విధంగా రేషన్ షాపుల్లో కొంతమంది సన్నబియ్యాన్ని తక్కువ తూకం వేస్తున్నారని సంచులతో కలిపి తూకం వేస్తూ ఉండడంతో దాదాపు సంచికి రెండు కిలోల చొప్పున బియ్యం తక్కువగా తూకం వస్తున్నాయని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని మీడియాకు ఎమ్మెల్యే శంకర్ వివరించారు. స్టాక్ పాయింట్ల వద్ద ఉన్న సమస్యను పరిశీలించుకోవాలని అదేవిధంగా డీలర్లు కూడా ఎవరైనా తక్కువ తూకం బియ్యం వేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు సరఫరా చేసే బియ్యం విషయంలో 100 గ్రాములు తక్కువైన ఊరుకోకూడదని ప్రజలకు సూచించారు. చౌకదార బియ్యం పంపిణీ ప్రజల హక్కు అని వాటిని పొందేందుకు సర్వహక్కులు ప్రజలకు ఉన్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఎవరైనా అలాంటి పనులకు పాల్పడితే మానుకోవాలని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ గౌడ్ అంబటి ప్రభాకర్ దేవేందర్,ఎలికట్ల మాజీ ఎంపిటిసి శ్రీశైలం,లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్..

## ప్రారంభానికి ముందే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

**హైదరాబాద్‌జూన్ 27 ప్రజావినికిడి,** నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.శనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్ధన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ) కింద నిర్మించిన మరో కీలక ప్రాజెక్టు అందుబాటులోకి రావడం గర్వంగా, సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పౌరుల తరఫున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# చెరువులోకి దిగి ముగ్గురు యువకుల గల్లంతు

ఏలూరు,: ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండల పరిధిలో విషాదం చోటుచేసుకుంది. చేపలు పట్టేందుకు చెరువులోకి దిగి గల్లంతైన ముగ్గురు యువకుల మృతదేహాలు లభ్యమయ్యాయి. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న రవ్వారిగూడెం గ్రామానికి చెందిన యువకులు మడి దేవేంద్ర కుమార్ (18), తెల్లం సీతారామరాజు (30), తెల్లం కిశోర్ (21) శుక్రవారం మధ్యాహ్నం దండిపూడి సమీపంలో ఉన్న చెరువులో చేపలు పట్టేందుకు దిగారు. లోతు ఎక్కువ ఉండడంతో ప్రమాదవశాత్తు ముగ్గురు గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికుల సాయంతో మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో సీతారామరాజు, కిశోర్ సొంత అన్నదమ్ములు కావడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

-----

# మోహిత్ రెడ్డికి దక్కని ఊరట

అమరావతి:**జూన్ 27 ప్రజావినికిడి,**

ఏపీ మద్యం కేసులో నిందితుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కలేదు. క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. విజయవాడ ఏసీబీ కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. మద్యం కేసులో ఏ 39గా ఉన్న మోహిత్‌రెడ్డి ఎఫ్‌ఐఆర్‌లో తన పేరు తొలగించాలని, అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై దిగువ కోర్టులో విచారణ ఉండగా.. మధ్యంతర రక్షణ ఇవ్వలేమని తేల్చి చెప్పింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

------

# చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

### జిందాల్ ప్లాంట్ సందర్శించిన బాబు

### మరో ఆరుచోట్ల ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడి

గుంటూరు,: చెత్తనుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న పరిశ్రమ వల్ల ఎంతో మేలు జరుగుతోందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొత్తపాలెంలోని జిందాల్ ప్లాంట్‌ను సీఎం చంద్రబాబు సందర్శించారు. గుంటూరులో ఏఐ హ్యాకథాన్ కార్యక్రమం అనంతరం ఆయన చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే జిందాల్ ప్లాంట్‌కు వచ్చారు. విజయవాడ, గుంటూరు నగరపాలికలతో పాటు మరో 10 మున్సిపాలిటీల నుంచి నిత్యం 1400 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను సేకరించి ఇక్కడికి చేరుస్తున్నారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన వివరాలను కంపెనీ ప్రతినిధులు వివరించారు. తరలిస్తున్న చెత్త, తయారవుతున్న విద్యుత్, దాన్ని ఎలా వినియోగిస్తున్నారనే వివరాలు సీఎం అడిగి తెలుసుకున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం హయాంలో ఈ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇప్పుడు ప్లాంట్ అందుబాటులోకి వచ్చి విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. రాష్ట్రంలో మరో 6చోట్ల ఈ తరహా ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జిందాల్ ప్లాంట్ కంటే మెరుగ్గా మిగతా వాటిని ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. పురపాలకశాఖ మంత్రి నారాయణ, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# పేద విద్యార్థుల ఆకలి మంటలు

### భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్



హైదరాబాద్**జూన్ 27 ప్రజావినికిడి,** ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం ప్టటెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

----------

# గుజరాత్ రథయాత్రలో అపశృతి

### జనసమూహం చూసి ఏనుగు బీభత్సం

### జనం పరుగులతో తొక్కిసలాట

గాందీనగర్,**జూన్ 27 ప్రజావినికిడి,** నేడు జగన్నాథుడి రథయాత్ర ప్రతి ఏటా ఆషాఢ శుద్ధ విదియ నాడు జరిగే రథయాత్రను దేశ వ్యాప్తంగా భక్తులు ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఇవాళ పలు ప్రధాన నగరాల్లో జగన్నాథుడి రథయాత్రకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో గుజరాత్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. గుజరాత్‌లోని గోల్‌వాడ వద్ద జగన్నాథుడి రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా రథయాత్ర కోసం తీసుకొచ్చిన ఓ ఏనుగు జనసమూహాన్ని చూసి బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి జనంపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏనుగు దాడి నుంచి తప్పించుకునేందుకు ఎక్కడివారు అక్కడ పరుగులు తీశారు. ఈ క్రమంలో అక్కడ తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో పలువురు భక్తులు గాయపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు ఆ ఏనుగును అదుపు చేశారు. తొక్కిసలాటలో గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

-------

# విమాన ప్రమాద బాధితులకు సాయం

## ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

న్యూఢిల్లీ**జూన్ 27 ప్రజావినికిడి,**

ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు




కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ÷నాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకొటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

# ప్రపంచస్థాయి టూరిజం..!

## టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

**జూన్ 27 (జర్నలిస్ట్ జర్నీ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు




**ఐటీని మించి ఉద్యోగాలు**

భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్**

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృథా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని



అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక**

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

# తొందరపాటు చర్యలొద్దు..

## సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట

**జూన్ 27 ప్రజావినికిడి,**

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది.పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు.ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు




డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# కేఎల్ రాహుల్ కమిట్మెంట్ అమోఘం..



భారత దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రెడ్ బాల్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో కేఎల్ రాహుల్ జట్టులో సీనియర్ మోస్ట్ బ్యాటర్ గా నిలిచాడు. తొలి టెస్టులో సీనియర్ గా తన టెంపర్ మెంట్ ను చూపించాడు. ఫస్ట్ ఇన్నింగ్స్ లో 42 పరుగులు చేసిన రాహుల్, రెండో టెస్టులో అద్భుత సెంచరీతో (137 రన్స్)తో అదరగొట్టాడు. అయితే ఇటీవలే బిడ్డకు తండ్రి అయిన రాహుల్.. ఇంగ్లాండ్ టూర్ ను స్కిప్ చేయకుండా, తన కమిట్మెంట్ ను చూపించాడు. ఈ మ్యాచ్ లో సీనియర్ ప్లేయర్ గా తన విలువేంటో చాటి చెప్పాడు. తాజాగా అతనిపై మాజీ క్రికెటర్, ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్ హేమంగ్ బదానీ ప్రశంసలు కురిపించాడు. కమిట్మెంట్ విషయంలో రాహుల్ అద్భుతమైన వ్యక్తని పేర్కొన్నాడు. నిజానికి గత మార్చిలోనే రాహుల్ ఒక బిడ్డకు తండ్రి అయ్యాడని, ఐపీఎల్ ఆడుతూ, ఆ తర్వాత ఇంగ్లాండ్ టూర్ కు ముందుగానే వచ్చాడని బదానీ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ తో మ్యాచ్ కు ముందు ఇంట్రా స్క్వాడ్ మధ్య జరిగిన గేమ్ లో నూ పార్టిసిపేట్ చేశాడని తెలిపాడు. కావాలనుకుంటే సీనియర్ ప్లేయర్ గా ఈ మ్యాచ్ ను స్కిప్ చేసి, నేరుగా తొలి టెస్టులోనే ఆడేవాడని, అయితే కమిట్మెంట్ తోనే తను జట్టుతో పాటే వచ్చాడని తెలిపాడు. ఇక గతేడాది బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఓపెనర్ గా ఆడి సత్తా చాటినప్పటి నుంచి, రాహుల్ ఇదే స్థానంలో ఆడుతున్నాడు. ఇప్పటివరకు తన బ్యాటింగ్ ఆర్డర్ పై స్పష్టత లేదు. అయితే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించడంతో తనకెంతో ఇష్టమైన ఓపెనింగ్ పొజిషన్ ను తను అస్వాదిస్తున్నాడు. ప్రస్తుత జట్టు యువరక్తంతో నిండి ఉండని, సీనియర్ ప్లేయర గా రాహుల్ వారికి మార్గదర్శకం చేస్తున్నాడని బదాని పేర్కొన్నాడు. కరుణ్ నాయర్ తప్ప మిగతా బ్యాటర్లు 30వ పడిలోపలే ఉన్నారని, ఇంగ్లాండ్ లో రాణించేందుకు అవసరమైన సలహాలు సూచనలు, మెళకువలు వారికి రాహుల్ నేర్పిస్తున్నట్లు చెప్పాడు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, కెప్టెన్ శుభమాన్ గిల్, నితీశ్ రెడ్డి, సాయి సుదర్శన్ లాంటి వారికి అందుబాటులో ఉంటూ, వారికి అవసరమైన గైడెన్స్ ఇస్తున్నాడని తెలిపాడు. మరోవైపు ఈ పర్యటనలో తొలి టెస్టులో రాహుల్ రాణించడంపై బదానీ ఆనందం వ్యక్తం చేశాడు. ఇక గతంలోనూ ఇక్కడ ఆడిన అనుభవం ఉన్న రాహుల్ మరింతగా రాణిస్తాడని విశ్వాసం వ్యక్తం చేశాడు. గతేడాది సినీ నటుడు సునీల్ షెట్టి కూతురు, మాజీ హీరోయిన్ ఆతియా షెట్టిని రాహుల్ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.

# రెండో టెస్టులో బుమ్రా ఆడేది అనుమానం!!

మూలిగే నక్క మీద తాటి పండు పడినట్లు అయింది టీమిండియా తాజా పరిస్థితి. ఇప్పటికే తొలి టెస్టులో ఓడిపోయన బాధలో ఉన్న భారత జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా సేవలు దూరం కానున్నట్లు తెలుస్తోంది. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా ఐదు టెస్టుల సిరీస్ లో కేవలం మూడింటిలోనే తను ఆడించనున్నట్లు కోచ్ గౌతం గంభీర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తొలి టెస్టు తర్వాత రెండో టెస్టులో తను ఆడేది అనుమానంగా ఉందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. జూలై 2 న బర్మింగ్ హామ్ లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే బుమ్రా ఆడకపోతే అతని స్థానంలో ఎవరు ఆడేది అనేదానిపై సంధిగ్ధం నెలకొంది. లెఫ్టార్మ్ పేసర్ అర్షదీప్ సింగ్, ఆకాశ్ దీప్ సింగ్ లలో ఒకరిని ఆడించే అవకాశముంది. ఇక తొలి టెస్టులో భారీగా పరుగులు సమర్పించుకున్న ప్రసిధ్ కృష్ణను కూడా పక్కన పెట్టే అవకాశముంది. ఇక ప్లేయింగ్ లెవన్ లో పలు మార్పులు ఉండే అవకాశమున్నట్లు సమాచారం. మూడో నెంబర్లో సాయి సుదర్శన్ కు బదులుగా కరుణ్ నాయర్ ను ఆడించడంతోపాటు పేస్ ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ ప్లేస్ లో తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డిని బరిలోకి దించవచ్చు. మరో బ్యాటర్ కావాలనుకుంటే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ లో ఒకరిని ఆడించవచ్చు. తొలి టెస్టులో భారత బౌలర్లలో బుమ్రా మాత్రమే రాణించాడు. తొలి ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు తీసి ఇంగ్లాండ్ కు ముకుతాడు వేశాడు. తను చాలా ఎకానమీతో బౌలింగ్ చేసి ఇంగ్లాండ్ లో కాస్త కంగారూ పుట్టించాడు. తొలి టెస్టు ఓటమిలో ఉన్న టీమిండియాకు బుమ్రాను రెండో టెస్టులో ఆడించాలని మాజీలు సూచిస్తున్నారు. బర్మింగ్ హామ్ లో బుమ్రా ఆడకపోతే చాలా కష్టమని, ఒకవేళ ఆ టెస్టులో ఓడిపోతే 2-0తో వెనుకంజలో ఉండి, పుంజుకోవడం కష్టమని వ్యాఖ్యానించాడు. రెండో టెస్టుకు, తొలి టెస్టుకు మధ్య గ్యాప్ వారానికపైగా ఉండటంతో బుమ్రాను ఆడిస్తే మంచిదని పేర్కొన్నాడు. కావాలంటే వ్యవధి తక్కువగా ఉన్న మూడో టెస్టును బుమ్రా స్కిప్ చేస్తే సరిపోతుందని తెలిపాడు. మరోవైపు ఐదు టెస్టులను ఆడించాలని దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ అభిప్రాయపడగా, గంభీర్ దాన్ని కొట్టిపారేశాడు. వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా బుమ్రాను మూడు టెస్టులు మాత్రమే ఆడిస్తామని నిర్ణయమైపోయిందని, ఇప్పుడు దాన్ని మార్చే అవకాశం లేదని తెలిపాడు. మున్ముందు చాలా క్రికెట్ ఆడాల్సి ఉండటంతో బుమ్రా సేవలు అవసరమని వివరణ ఇచ్చాడు. ఏదేమైనా ఇంకా ఆరు రోజుల సమయం ఉండటంతో బుమ్రా రెండో టెస్టు



# త్వరలోనే టీమిండియా ఆసీస్ పర్యటన



### రోహిత్ ,కోహ్లీలు జట్టులో చేరే అవకాశం

ప్రతిష్ఠాత్మక టీ 20 ప్రపంచకప్ కు ముందు భారత జట్టు ఎక్కువగా టీ20లు, వన్డేలు ఆడడంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే టీమిండియా ఆస్ట్రేలియాలోనూ పర్యటించనుంది. అక్కడ ఆతిథ్య జట్టుతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్, ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడుతుంది. వన్డే సిరీస్ అక్టోబర్ 19, 2025న పెర్త్ నుండి ప్రారంభమై అక్టోబర్ 25న సిడ్నీలో ముగుస్తుంది. ఆశ్చర్యకరంగా ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే, టీ20 సిరీస్‌ల అన్ని మ్యాచ్‌ల టిక్కెట్లు అమ్ముడయ్యాయని వార్తలు వస్తున్నాయి. బహుశా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డే సిరీస్‌లో ఆడనుండడం దీనికి కారణం కావొచ్చు.వన్డే సిరీస్.. తొలి వన్డే: అక్టోబర్ 19 - పెర్త్ స్టేడియం రెండో వన్డే: అక్టోబర్ 23 - అడిలైడ్ ఓవల్ మూడో వన్డే: అక్టోబర్ 25 - సిడ్నీ క్రికెట్ స్టేడియం వన్డే సిరీస్ తర్వాత, రెండు జట్లు ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడతాయి, ఇది అక్టోబర్ 29న కాన్‌బెర్రాలో ప్రారంభమై నవంబర్ 8న బ్రిస్బేన్‌లో ముగుస్తుంది. టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ సిరీస్, రాబోయే టీ20 ప్రపంచ కప్‌కు సన్నద్ధమయ్యేందుకు మంచి అవకాశం. టీ20 సిరీస్.తొలి టీ20: అక్టోబర్ 29 - కాన్‌బెర్రారెండో టీ20: అక్టోబర్ 31 - మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్మూడో టీ20: నవంబర్ 2 - హోబార్ట్నాలుగో టీ20: నవంబర్ 6 - గోల్డ్ కోస్ స్టేడియంఐదో టీ20: నవంబర్ 8 - గబ్బా క్రికెట్ స్టేడియంకోహ్లీ-రోహిత్ ల కోసం..అక్టోబర్-నవంబర్ నెలల్లో జరగనున్న ఇండియా-ఆస్ట్రేలియా వన్డే సిరీస్ కోసం క్రికెట్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. "సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే వన్డే, కాన్‌బెర్రాలోని టీ20ఐ టిక్కెట్లు నాలుగు నెలల ముందుగానే అమ్ముడయ్యాయి. ఇది ఈ మ్యాచ్‌లకు అధిక డిమాండ్‌ను సూచిస్తోంది. ఈ మ్యాచ్‌లు మాత్రమే కాకుండా, ఎంసిజిలో జరిగే టీ20 , గబ్బాలో జరిగే టీ20ఐలకు కూడా అధిక డిమాండ్ ఉంది" అని క్రికెట్ ఆస్ట్రేలియా ఒక ప్రకటనలో తెలిపింది.



# అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం

ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హోవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్టనర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు.ఇప్పటివరకు మూడు %ఖ19 ాణ×%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హోవ్‌లో జరగనున్న %ాణ×% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో నలుగురు టీమిండియా ఆటగాళ్లు!

టెస్ట్ కొత్త ర్యాంకింగ్స్‌ను ఐసీసీ ప్రకటించింది. ఈ సారి టీమిండియా నుంచి నలుగురు ఆటగాళ్లు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. బ్యాట్స్‌మెన్ జాబితాలో ఇద్దరు కనిపిస్తే, బౌలర్ల జాబితాలో ఒకరు చోటు దక్కించుకున్నారు. ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా ప్లేయర్ నంబర్ వన్ ప్లేస్‌లో ఉండటం విశేషం. ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న బౌలర్ టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా. హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన బుమ్రా 907 పాయింట్లతో అగ్రస్థానాన్ని నిలుపుకున్నాడు. బుమ్రా తప్ప, టీం ఇండియా నుంచి మరే ఇతర బౌలర్ కూడా బౌలర్ల జాబితాలో టాప్ టెన్‌లో చోటు దక్కించుకోలేదు.ఐసీసీ టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో టీమిండియా యువ బ్యాట్స్‌మన్ యశస్వి జైస్వాల్ 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో 101 పరుగులతో అద్భుతమైన సెంచరీ చేసిన జైస్వాల్ ఇప్పుడు 851 పాయింట్లతో 4వ స్థానంలో ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు చేసిన రిషబ్ పంత్ 801 పాయింట్లతో టెస్ట్ బ్యాట్స్‌మెన్ జాబితాలో 7వ స్థానానికి ఎగబాకాడు. ఇది భారత వికెట్ కీపర్ సాధించిన అత్యుత్తమ స్థానం. అంటే.. టీమిండియా నుండి ఏ వికెట్ కీపర్ కూడా టెస్ట్ ర్యాంకింగ్స్‌లో 800 పాయింట్లకు పైగా సాధించలేదు. ఇప్పుడు పంత్ 801 రేటింగ్‌తో ఏడో స్థానంలో నిలిచాడు. ఐసీసీ టెస్ట్ ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా కూడా అగ్రస్థానంలో ఉన్నాడు.

# కొత్త రూల్స్ ప్రవేశపెట్టిన ఐసీసీ

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నయా రూల్స్ ప్రవేశపెట్టింది. ఆటను మరింత రసవత్తరంగా మార్చేందుకు ఈ రూల్స్‌ను తీసుకొచ్చింది. వీటిలో కొన్ని రూల్స్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో అమలు కానుండగా.. మరికొన్ని జూలై 2 నుంచి అమలులోకి రానున్నాయి.ఇప్పటికే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో స్టాప్ క్లాక్ రూల్‌ను అమలు చేస్తున్నారు. స్లో ఓవర్ రేట్‌ను కట్టడి చేసేందుకు ఐసీసీ ఈ రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం ఓవర్ ముగిసిన తర్వాత మరో ఓవర్‌ను 60 సెకన్లలో మొదలుపెట్టాల్సి ఉంటుంది. తాజాగా టెస్ట్ క్రికెట్‌లోనూ ఈ స్టాప్ క్లాక్ రూల్‌ను ఐసీసీ ప్రవేశపెట్టింది. ఈ రూల్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025-27తోనే అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. ఈ రూల్ ఉల్లంఘిస్తే అంపైర్లు రెండు సార్లు వార్నింగ్ ఇస్తారు. మూడో సారి కూడా రిపీట్ అయితే ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. బ్యాటింగ్ జట్టుకు అదనంగా 5 పరుగులు ఇస్తారు. అదే సమయంలో బౌలింగ్ జట్టు నుంచి 5 పరుగులను కట్ చేస్తారు. అయితే ప్రతీ 80 ఓవర్ల తర్వాత ఈ రూల్ రీస్టార్ట్ అవుతుంది. వన్డే, టీ20ల్లో ఈ రూల్ 2024 జూన్ నుంచే అమలు చేస్తున్నారు.ప్రస్తుతం వన్డే క్రికెట్‌లో రెండు బంతులు వాడుతున్నారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50 ఓవర్ల వరకు రెండు బంతులు ఉపయోగిస్తున్నారు. ఐసీసీ సవరించిన రూల్ ప్రకారం 34 ఓవర్ల వరకే రెండు కొత్త బంతులు వాడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఈ రెండు బంతుల్లో నుంచి ఒక్క బంతిని మాత్రమే ఉపయోగించాలి. బంతుల ఆకారం దెబ్బతినకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అనివార్య కారణాలతో మ్యాచ్ 35 ఓవర్లు లేదా అంతకు లోపే కుదించితే ఒక్క బంతితోనే ఆడాల్సి ఉంటుంది. ఈ రూల్ జులై 2న జరగనున్న శ్రీలంక- బంగ్లాదేశ్ మ్యాచ్?తో అమల్లోకి రానుంది.బౌండరీ లైన్‌పై ఫీల్డర్లు చేసే క్యాచ్ విన్యాసాలపై ఐసీసీ ఆంక్షలు విధించింది. ముఖ్యంగా ఫీల్డర్ బంతిని క్యాచ్ పట్టి.. ఆ తర్వాత సమన్వయం కోల్పోయి బౌండరీ లైన్ దాటినప్పుడు బంతిని గాల్లోకి విసిరేసి మళ్లీ అందుకోవడం చేస్తుంటారు. గతంలో బౌండరీ లైన్‌పై నేలకు తాకకుండా బంతిని ఎన్నిసార్లు పట్టుకున్నా అనుమతించేవారు. కానీ ఇక నుంచి బౌండరీ లైన్ ధాటరంటే.. మళ్లీ లోపలికి వచ్చి మాత్రమే బంతిని పట్టుకోవాలి. బయట మరోసారి బంతిని అందుకునేందుకు అవకాశం లేదు. అలా అందుకుంటే సిక్సర్‌గానే పరిగణిస్తారు. ఒకే ప్రయత్నంలో బంతిని లోపలికి వేసి వచ్చి క్యాచ్ అందుకోవాలి.కరోనా సమయంలో బంతికి సెలైవా(ఉమ్మి) రాయడాన్ని ఐసీసీ నిషేధించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఈ నిషేధాన్ని ఎత్తివేసినా..అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతోంది. అయితే బౌలింగ్ టీమ్ బంతి మార్పు కోసం ఉద్దేశపూర్వకంగా ఉమ్మి రాసినా.. మార్చడం తప్పనిసరి కాదు. బంతి మార్పు అనేది అంపైర్లు తుది నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

# ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అకాడమీలో కమల్, ఆయుష్మాన్‌లకు చోటు



ప్రపంచ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అకాడమీలో భారతీయ నటులకు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్‌తో పాటు బాలీవుడ్ హీరో ఆయుష్మాన్ ఖురానాకు అకాడమీలో సభ్యులుగా చేరాలంటూ ఆహ్వానం అందింది. ఈ మేరకు 'ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్' తాజాగా విడుదల చేసిన కొత్త సభ్యుల జాబితాలో వీరి పేర్లు ఉన్నాయి.

ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి మొత్తం 534 మంది ప్రతిభావంతులను ఆహ్వానించినట్లు అకాడమీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ జాబితాలో భారత్ నుంచి కమల్ హాసన్, ఆయుష్మాన్ ఖురానాలతో పాటు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తా చాటిన దర్శకురాలు పాయల్ కపాడియా, ఫ్యాషన్ డిజైనర్ మాక్సిమా బసు కూడా స్థానం సంపాదించారు. అకాడమీలో సభ్యత్వం పొందిన వీరందరికీ ఆస్కార్ అవార్డుల ఎంపిక ప్రక్రియలో ఓటు హక్కు లభిస్తుంది. నామినేషన్ల దశ నుంచి తుది విజేతలను ప్రకటించే వరకు జరిగే ఓటింగ్‌లో వీరు పాలుపంచుకుంటారు. ఈ ఏడాది ఆహ్వానం పొందిన 534 మందిలో నటీనటులు, దర్శకులతో పాటు మొత్తం 19 విభిన్న విభాగాలకు చెందిన సాంకేతిక నిపుణులు, నిర్మాతలు ఉన్నారని అకాడమీ వివరించింది. అంతేకాకుండా కొత్తగా చేరిన సభ్యుల్లో 41 శాతం మహిళలు ఉండటం గమనార్హం. ఇది అకాడమీలో వైవిధ్యాన్ని పెంచే దిశగా తీసుకుంటున్న చర్యల్లో భాగమని తెలుస్తోంది. ప్రపంచ సినిమాకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులను అకాడమీలోకి స్వాగతించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఇక, వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం మార్చి 15న జరగనుంది. దీనికి సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ జనవరి 12 నుంచి 16 వరకు కొనసాగుతుంది. నామినేషన్ల పరిశీలన అనంతరం తుది జాబితాను జనవరి 22న అధికారికంగా ప్రకటిస్తారు.

# భాగ్యం మాస్ రాంపేజ్ ..!

టాలీవుడ్ లో కాస్త టాలెంట్ ఉన్న హీరోయిన్ వస్తే చాలు ఆమెకు వరుస అవకాశాలు ఇస్తూ ఎంకరేజ్ చేస్తారు. అయితే ఇది అందరికీ జరుగుతుందా అంటే అలా కాదు. కొందరికి అది కూడా లక్ ఉన్న వారికి మాత్రమే అలా జరుగుతుంది. ప్రస్తుతం అలాంటి లక్కీ గాళ్ గా క్రేజీ ఛాన్స్ అందుకుంటుంది భాగ్య శ్రీ బోర్స్. మాస్ మహారాజ్ రవితేజతో మిస్టర్ బచ్చన్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ. హరీష్ శంకర్ ఇంట్రడ్యూస్ చేసే హీరోయిన్స్ కి అదేంటో బాగా కలిసి వస్తుంది. ఈ క్రమంలో మిస్టర్ బచ్చన్ ఫ్లాప్ అయినా కూడా భాగ్యానికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తుతం అమ్మడు కింగ్ డమ్, ఆంధ్రా కింగ్ తాలూకా, కాంతా సినిమాలు చేస్తుంది. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి బ్లాక్ బస్టర్ పడ్డా అమ్మడిని ఆపడం ఎవరి వల్లా కాదు. ఇది చాలదు అన్నట్టుగా మరికొన్ని సినిమాలు వచ్చి యాడ్ అవుతున్నాయి. భాగ్య శ్రీ ఖాతాలో లేటెస్ట్ గా అక్కినేని అఖిల్ లెనిన్ కూడా వచ్చి చేరిందని టాక్. శ్రీలీల చేయాల్సిన ఆ సినిమా కాస్త ఆమెకు డేట్స్ అడ్జెస్ట్ అవ్వట్లేదని ప్రాజెక్ట్ నుంచి ఎగ్జిట్ కాగా ఆ ఛాన్స్ భాగ్య శ్రీ కొట్టేసింది. ఆల్రెడీ సితార బ్యానర్ లో కింగ్ డం చేస్తున్న భాగ్య శ్రీ పనిలో పనిగా మరో ఆఫర్ అందుకుంది. తెలుగులో ఒకే ఒక్క సినిమా అది కూడా ఫ్లాప్ అయిన కూడా భాగ్య శ్రీకి బంపర్ ఆఫర్లు.. చెప్పాలంటే ఒక దానికి మించి మరొక ఆఫర్ అన్నట్టుగా వస్తున్నాయి. అఖిల్ లెనిన్ ఛాన్స్ అయితే ఆమెకు నిజంగానే లక్కీ అనిపించేలా చేసింది. భాగ్య శ్రీ పర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. మిస్టర్ బచ్చన్ లో తన గ్లామర్ ట్రీట్ తో ఆడియన్స్ ని అలరించింది. అంతేకాదు ఆఫ్ స్క్రీన్ కూడా చాలా యాక్టివ్ గా కనిపించింది. అదే అమ్మడికి అవకాశాలు తెచ్చేలా చేస్తుంది. కింగ్ డం సినిమా నుంచి వచ్చిన సాంగ్ తో యూత్ ఆడియన్స్ కి దగ్గరైంది భాగ్య శ్రీ. చూస్తుంటే అమ్మడు టాలీవుడ్ లో కొన్నాళ్లు తన హవా కొనసాగించేలా ఉందనిపిస్తుంది. ఇక రిలీజ్ ల విషయానికి వస్తే భాగ్య శ్రీ నటించిన కింగ్ డమ్ నెక్స్ట్ మంత్ రిలీజ్ అవుతుంది. ఆంధ్రా కింగ్ తాలూకా కూడా త్వరలో రిలీజ్ అవబోతుంది. ఈ రెండు సినిమాలు హిట్లు పడితే మాత్రం భాగ్య శ్రీ రేంజ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది.




# బిగ్‌బాస్ 9 వచ్చేస్తోంది..

## 'ఈసారి చదరంగం కాదు రణరంగమే' అంటున్న నాగ్!




తెలుగు టెలివిజన్ ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న రియాలిటీ షో 'బిగ్‌బాస్' కొత్త సీజన్‌పై అధికారిక ప్రకటన వెలువడింది. బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 త్వరలో ప్రారంభం కానుందని నిర్వాహకులు తాజాగా ప్రకటించారు. ఈ షోకు హోస్ట్‌గా కింగ్ అక్కినేని నాగార్జున వ్యవహరించనుండగా, "ఈ సారి చదరంగం కాదు.. రణరంగమే" అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో సరికొత్త ప్రోమోను విడుదల చేశారు. బిగ్‌బాస్ షోకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా కొత్త సీజన్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి నిరీక్షణకు తెరదించుతూ నిర్వాహకులు సీజన్ 9కి సంబంధించిన మొదటి అప్‌డేట్‌ను వీడియో రూపంలో పంచుకున్నారు. ఈ ప్రోమోలో వ్యాఖ్యాత నాగార్జున కనిపించి, రాబోయే సీజన్ మరింత వాడివేడిగా, ఉత్కంఠభరితంగా ఉండబోతోందని సంకేతాలిచ్చారు. గత సీజన్ల మాదిరిగా కాకుండా ఈసారి పోటీ మరింత తీవ్రంగా ఉండనుందని "చదరంగం కాదు.. రణరంగమే" అనే ట్యాగ్‌లైన్ స్పష్టం చేస్తోంది. వ్యూహాలు, ఎత్తుగడలతో సాగే ఆటలా కాకుండా, నిజమైన పోరాట క్షేత్రాన్ని తలపించేలా ఈ సీజన్ ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ప్రకటనతో షోపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. హోస్ట్‌గా నాగార్జున కొనసాగడం ఈ షోకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. తనదైన శైలిలో కంటెస్టెంట్లతో వ్యవహరిస్తూ, వీకెండ్ ఎపిసోడ్లను రక్తి కట్టించడంలో ఆయన విజయం సాధించారు. మరోసారి ఆయన హోస్టింగ్‌లో బిగ్‌బాస్ హౌస్‌లో ఎలాంటి డ్రామా, వినోదం పండనుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, కంటెస్టెంట్లు ఎవరనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. బిగ్‌బాస్ సీజన్ 9 ప్రారంభ తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, ప్రోమో విడుదలతో షో సందడి మొదలైంది. త్వరలోనే షోకు సంబంధించిన మరిన్ని వివరాలు, కంటెస్టెంట్ల జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈసారి 'రణరంగం'లో ఎవరు నిలుస్తారు, ఎవరు గెలుస్తారనేది చూడాలి



# 'కన్నప్ప' మరో లెవెల్

మంచు విష్ణు హీరోగా, ఆయన తండ్రి మోహన్ బాబు నిర్మాణంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'కన్నప్ప' చిత్రం పాన్-ఇండియా స్థాయిలో ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాను తాజాగా మంచు విష్ణు సోదరుడు మంచు మనోజ్ వీక్షించారు. అనంతరం ఆయన ఈ చిత్రంపై చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. కుటుంబ విభేదాలను పక్కనపెట్టి మనోజ్ తన అన్న సినిమాను వీక్షించడం విశేషం. హైదరాబాద్‌లోని ఐమ్యాక్స్ థియేటర్‌లో అభిమానుల సమక్షంలో 'కన్నప్ప' సినిమా చూసిన అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడారు. సినిమా చాలా బాగుందని కొనియాడారు. ముఖ్యంగా సినిమాలో ప్రభాస్ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రభాస్ ఎంట్రీ ఇచ్చిన తర్వాత సినిమా మరో లెవెల్‌కు వెళుతుంది. చివరి 20 నిమిషాలు అదిరిపోయింది. క్లైమాక్స్‌లో నటీనటులు ఇంత గొప్పగా నటిస్తారని కలలో కూడా ఊహించలేదు. సినిమాలో ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. ప్రభాస్ యాక్టింగ్ అదిరింది. అన్న కూడా ఇంత బాగా చేస్తారని అస్సలు ఊహించలేదు. ఈ సినిమా ఘన విజయాన్ని అందుకోవాలని ప్రార్థిస్తున్నా" అని మనోజ్ అన్నారు.

# యోధురాలిగా రష్మిక సరికొత్త అవతారం..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో వేగం పెంచారు. ఇటీవలే 'కుబేర' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న ఈ అందాల భామ, ఇప్పుడు మరో ఆసక్తికరమైన పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. 'మైసా' అనే పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమాలో రష్మిక మునుపెన్నడూ కనిపించని సరికొత్త పాత్రలో దర్శనమివ్వనున్నారు. ఈ మేరకు విడుదల చేసిన టైటిల్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహించనుండగా, అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. తెలుగుతో పాటు మరో నాలుగు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 'మైసా' విడుదల కానుంది. చిత్ర బృందం విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో రష్మిక యోధురాలిగా, అత్యంత భయంకరమైన అవతారంలో కనిపించారు. "ధైర్యం ఆమె బలం. సంకల్పంలో లేదు కనికరం.. ఆమె గర్జన వినడానికి కాదు.. భయపెట్టడానికి" అనే శక్తివంతమైన వ్యాఖ్యను పోస్టర్‌కు జోడించి మేకర్స్ సినిమాపై అంచనాలను పెంచారు. ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రష్మిక స్పందిస్తూ... "నేను ఎప్పుడూ కొత్తదనం, వైవిధ్యం ఉన్న కథలకే ప్రాధాన్యత ఇస్తాను. 'మైసా' అలాంటి చిత్రమే. ఇది నేను ఇంతకు ముందెన్నడూ చేయని పాత్ర, అడుగుపెట్టని ప్రపంచం. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే" అని ఆమె తెలిపారు.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613